

తాగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

రాజకీయాలకు అతీతంగా ముషీరాబాద్ అభివృద్ధి

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాజకీయాలకు అతీతంగా ముషీరాబాద్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్‌లోని వైఎస్‌ఆర్ పార్కు వీధిలో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్‌ఆర్ పార్కు వీధిలో కొన్ని రోజులుగా తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు జలమండలి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించామన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, నాయకులు డి.శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, శ్రీధర్‌చారి, శ్రీకాంత్‌ముదిరాజ్, శ్రీనివాస్, శ్రీధర్‌గౌడ్, గోరఖ్‌నాథ్, రవియాదవ్ పాల్గొన్నారు.

అంజుమన్ స్కూల్‌లో హెల్త్‌క్యాంపు, సైన్స్‌ఫెయిర్

ముషీరాబాద్ : భోలక్‌పూర్‌లోని అంజుమన్ హైస్కూల్‌లో బుధవారం సైన్స్ ఫెయిర్, హెల్త్‌క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ నమూనాలను పరిశీలించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, అంజుమన్ సొసైటీ నాయకులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : ఎమ్మెల్యే వెంకటేష్

అంబర్‌పేట. డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పటేల్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ మార్పుల దృష్ట్యా ప్రజల ఆరోగ్యంలో మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం కాపాడుకోవడానికి ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీజన్ ఆస్పత్రి వైద్యులు, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, బస్తీవాసులు పాల్గొన్నారు.



పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మిగౌడ్, చిత్రకుమార్‌గౌడ్

అయ్యప్ప మహాపడిపూజ

కవాడిగూడ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మిగౌడ్ సూచించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు చిత్రకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మహాపడి పూజలో పాల్గొని మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణతో మంచినడవడిక అలవాటుపడుతుందని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇందుకోసం ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు పరిమళ్‌కుమార్, ఆంజనేయులు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు కేశవరాజు, బొల్ల రమేష్, ప్రభాకర్, ఎస్సీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ పరశురాం, నర్సింహాచారి పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో..

ముషీరాబాద్ : ముషీరాబాద్‌లోని గౌరీశంకర ఆలయం వద్ద సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ ముషీరాబాద్ జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సంగిశెట్టి రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గోవింద్, సదా, శ్రీకాంత్ అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామి భక్తిగీతాలతో భజన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.



అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

గాంధీనగర్ డివిజన్‌లో..

చిక్కడపల్లి : గాంధీనగర్ డివిజన్ బీజేవైఎం నేత ప్రశాంత్‌స్వామి పర్యవేక్షణలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎ. పావనీవినయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు వినయ్‌కుమార్, దామోదర్, శ్రీకాంత్, ఉమేష్, ఆనంద్‌రావు, అరుణ్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలంలో బీజేపీ నేతల పర్యటన

చిక్కడపల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్‌ఆర్‌టీ క్వార్టర్స్‌లోని 300 గజాల ప్రభుత్వ ఖాళీ స్థలం కబ్జాకు గురవుతుందని స్థానికులు కార్పొరేటర్ ఎ. పావనీవినయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ సూచనల మేరకు బుధవారం సాయంత్రం బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్ కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ కార్యాలయ అధికారుల దృష్టికి తీసుకువస్తే వివరాలపై సమీక్షించి ఖాళీ స్థలంలో ప్రభుత్వ స్థలం అని బోర్డు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ స్థలం కబ్జాకు గురి కాకుండా కాపాడాలని కార్పొరేటర్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, అశోక్, సక్కుబాయి, పద్మ, మంజుల, శ్రీదేవి, లింగమ్మ, బీజేపీ నాయకులు ఆనంద్‌రావు, సాయికుమార్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానవహక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

● ప్రొఫెసర్ కోదండరామ్

చిక్కడపల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మానవహక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్ అన్నారు. బుధవారం త్యాగరాయగానసభలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కోదండరామ్‌ను సన్మానించారు. ఈసందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ మనందరం పుట్టుకతోనే కలిగి ఉన్న మానవహక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా పర్యటించే, జీవించే హక్కులు ప్రజలకు ఉన్నాయని వీటిని నిరోధించడం, లేక నిర్బంధించడం వ్యతిరేకించడం వంటివి చట్టవ్యతిరేక చర్యలుగా భావించాలన్నారు. ఈ సందర్భంగా తమ తమ రంగాల ద్వారా సమాజానికి సేవలందిస్తు న్న వివిధ రంగాలకు చెందిన ప్ర ముఖులు షరీఫ్, శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ ఖాసింలను సన్మానించి అవార్డులు బహూకరించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డా. మెహతాబ్ రాయ్, ప్రతినిధులు డా. దీపక్‌శర్మ, సర్వేందర్, ఎస్ వేణుమాధవ్, షేక్ మన్సూర్‌షా, ఎన్ అశోక్‌కుమార్, సుక్కా డేనియల్ పాల్గొన్నారు.



ప్రముఖులను సన్మానిస్తున్న మహతాబ్‌రాయ్ తదితరులు

ప్రభుత్వ పాఠశాలల్లో మాక్ పార్లమెంట్

అంబర్‌పేట, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో పార్లమెంటరీ వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి అంబర్‌పేట సీపీఎల్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా డీఈఓ ఆదేశాల మేరకు నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మాక్‌అసెంబ్లీ, మాక్‌పార్లమెంట్, మాక్ యూఎన్‌ఓ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అంబర్‌పేట మండల పరిధిలో ఉన్న ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఐ విజన్ సంస్థ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఇందులో క్వశ్చన్ అవర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ మాక్ పార్లమెంటులో అంబర్‌పేట సీపీఎల్ ప్రభుత్వ పాఠశాల పోలీసు బాయ్స్ హైస్కూల్, ప్రభుత్వ బాలికల పాఠశాల, ఆజంపురా -1 స్కూల్, ఆజాంపురా-2 స్కూల్, గవర్నమెంట్ హైస్కూల్, గోషామహల్ హైస్కూల్, ప్రభుత్వ బాలుర పాఠశాల అంబర్‌పేట మొత్తం ఎనిమిది పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హిమాయత్‌నగర్ జోన్ డిప్యూటీ డీఈఓ ఆస్రా ఫాతిమా, అంబర్‌పేట డిప్యూటీ ఐఓఎస్ నిజాముద్దీన్, సీపీఎల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుశీలమ్మ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాక్ పార్లమెంట్‌లో డిప్యూటీ డీఈఓ ఆస్రాఫాతిమా, ప్రధానోపాధ్యాయురాలు సుశీలమ్మ, ఉపాధ్యాయులు

ఏకగ్రీవాలకు తావివ్వకుండా ఎన్నికలు జరపాలి

నల్లకుంట : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలకు తావివ్వకుండా ప్రతీ ఒక్క వార్డు, సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికలు జరపాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని సర్పంచ్‌ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని పలు గ్రామాల్లో వేలంపాట పేరుతో ధనబలంతో సర్పంచ్ పదవులను డబ్బులు ఇచ్చి కొనుక్కొంటున్నారని అన్నారు. తక్షణమే ఏకగ్రీవమైన సర్పంచ్‌లను రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాలని ఆయన ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీజేపీ మున్సిపల్ డివిజన్ డీ లిమిటేషన్ కమిటీ ఏర్పాటు

బర్కత్‌పుర : బీజేపీ మున్సిపల్ డివిజన్ డీ లిమిటేషన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి తెలిపారు. కమిటీ సభ్యులుగా సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏడెల్లి అజయ్‌కుమార్, డి.ప్రేమ్‌కుమార్, గడ్డం వెంకటస్వామి, కార్యదర్శి కొల్లేరు పవన్ కుమార్, న్యాయవాది అట్లూరి రామకృష్ణను నియమించినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు ఆయా డివిజన్లలో పర్యటించి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తారని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి : ఆజామాబాద్ డివిజన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా ఉండదని సీబీడీఏడీఈ జి. నాగేశ్వరరావు తెలిపారు. సాయిబాబాటెంపుల్, బర్కత్‌పురా డిపో, ఉస్మానియా లేడీస్‌హాస్టల్ 11 కేవీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1 వరకు, బౌద్ధనగర్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్‌రోడ్, బర్కత్‌పురా, నల్లకుంట మార్కెట్, మదర్‌స్కూల్, రామ్‌నగర్ లేన్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి : బాలరాజ్‌గౌడ్

రాంనగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై నేటికీ 10రోజులు కావస్తున్నా 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యులు ఎందుకు నోరుమెదపడం లేదని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ ఆరోపించారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటని ఆయన ప్రశ్నించారు. బుధవారం చిక్కడపల్లిలోని ఫ్రంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఫ్రంట్ వైస్ చైర్మన్ దుర్గయ్యగౌడ్, రాష్ట్ర కన్వీనర్ ఆయిలి వెంకన్నగౌడ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. రెండు సంవత్సరాల విజయోత్సవాలతో తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై ఉన్న చిత్తశుద్ధి బీసీ రిజర్వేషన్లపై ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అఖిలపక్షం సమావేశం నిర్వహించి ఢిల్లీకి తీసుకెళ్లాలని ఉన్నప్పటికీ ఎలాంటి కార్యాచరణ లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఎందుకు మౌనం వహిస్తున్నారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి వెంటనే 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, విద్యా ఉద్యోగాలలో బీసీలకు రావాల్సిన వాటా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ నాయకులు బైరు శేఖర్, ఎలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్, అంబాల నారాయణగౌడ్, బోయ గోపీ, పి.బడే సాబ్, పిల్లి శంకర్, గాలి సత్యనారాయణ, సురేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితా నుంచి

తొలగించడం రాజ్యాంగ విరుద్ధం

● పలువురు వక్తలు

రాంనగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కేవలం క్రైస్తవ మతం స్వీకరించారనే కారణంతో దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితా నుంచి తొలగించడం రాజ్యాంగ న్యాయ విరుద్ధమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సీ క్రైస్తవులకు ఎస్సీ హోదా - రాజ్యాంగ న్యాయం అనే అంశంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దళిత సేన అధ్యక్షుడు జేబీ.రాజు, ఫెడరేషన్ అధ్యక్షుడు గడ్డపాటి విజయరాజు, డీబీఎఫ్ అధ్యక్షుడు పి.శంకర్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు, బంధు సొసైటీ అధ్యక్షుడు వీరస్వామి, న్యాయవాది బీ.వీ.రావు మాట్లాడారు. ఎస్సీ క్రైస్తవ మతం స్వీకరించనప్పటికీ కుల వివక్ష సామాజిక అసమానతలు, అవమానాలు, ఆర్థిక వెనుకబాటుతనం మాత్రం నిరాటంకంగా కొనసాగుతుందన్నారు. దళితులను ఎస్సీ జాబితా నుంచి తొలగించడం అంటే భారత రాజ్యాంగం ఇచ్చిన పౌరస్వేచ్ఛ, సమానత్వం, మతస్వేచ్ఛ, మానవహక్కులకు వ్యతిరేకం అన్నారు. అక్టోబరు 2024 కేంద్ర ప్రభుత్వం జస్టిస్ రంగనాథ్‌మిశ్రా కమిషన్ నియమించిందన్నారు.



అభివాదం చేస్తున్న ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ప్రతినిధులు

మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఉండాల్సిందే

● మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

రాంనగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి) : దేశంలో మహిళలందరికీ సంపూర్ణ న్యాయం జరగాలంటే మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఉండాల్సిందేనని, అప్పుడే మహిళలకు సాధికారికత లభిస్తుందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. బుధవారం రాంనగర్‌లోని ఆయన నివాసంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్‌ను దత్తాత్రేయ ఆవిష్కరించి మాట్లాడారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలని అందులో వెనుకబడిన బీసీ మహిళలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలన్నారు. బీసీ మహిళలకు ప్రధాని మోదీ సబ్ కోటా కల్పిస్తారనే విశ్వాసం తనకుందన్నారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు బి.మణి మంజరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు తారకేశ్వరి, సంధ్యారాణి, శ్యామల, గౌతమి, శైలజ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు

ఎస్సీ వర్గీకరణ సవరణ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలి

కవాడిగూడ : ఎస్సీ వర్గీకరణ సవరణ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఎస్సీల్లోని 59 కులాలకు సమానంగా న్యాయం చేయాలని జీవో నెంబరు 99ను వెంటనే రద్దు చేయాలని మాల సంఘాల జేఏసీ గ్రేటర్ చైర్మన్ బేర బాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఓయూ ఏఎంఎస్‌ఏ అధ్యక్షుడు నామా సైదులు, మాల సంఘాల జేఏసీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మాదాసు రాహుల్‌ను రాత్రికి రాత్రే అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. అరెస్ట్ చేసిన జేఏసీ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రామకృష్ణకు జీవితసాఫల్య పురస్కారం ప్రదానం

చిక్కడపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సాంస్కృతిక సంస్థ శివాని ఆర్ట్స్ ఆధ్వర్యంలో బుధవారం త్యాగరాయగానసభలో ప్రముఖ నటులు, నంది అవార్డు గ్రహీత గూడ రామకృష్ణకు జీవితసాఫల్య పురస్కారం బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ మా గురువుగారు దాసరి నారాయణరావు శిష్యగణంలో నుంచి వచ్చిన గూడ రామకృష్ణకు ఈ జీవిత సాఫల్య పురస్కారం బహూకరించడం సముచితంగా ఉందన్నారు. గూడ రామకృష్ణ మాట్లాడుతూ చలనచిత్ర పరిశ్రమలో జీవనం సాగిస్తున్నానని భవిష్యత్తులో ఇదే సంస్థ ద్వారా పరిపూర్ణ జీవిత సాఫల్య పురస్కారం అందుకుంటానని వివరించారు. శివాని ఆర్ట్స్ అధ్యక్షుడు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణకు జీవితసాఫల్య పురస్కారం బహూకరిస్తున్న రేలంగి నరసింహారావు

గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ

● అధ్యక్షుడిగా విజయరావు, ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్

రాంనగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా నూతన కమిటీ ని గురువారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కొంపల్లి విజయరావు, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి సుదర్శన్‌రావు, మహిళా అధ్యక్షురాలుగా జి.శివరంజని, సెక్రటరీ జనరల్‌గా షేక్ సుబాన్, అసోసియేట్ అధ్యక్షులుగా పాక రాజు, పన్నీరు విజయకుమార్, కె.అనిల్, కోశాధికారిగా పెబ్బెటి ఉషాన్న, ఉపాధ్యక్షులుగా అంగరి స్వామి, సౌజన్య, వర్కాల గణేష్, టి.రాములు, సహాయ కార్యదర్శులుగా గజ్వేల్ నరేష్, శ్యాంసుందర్, బి.సంగీత, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మనోహర్, రాజు, పద్మలత, కల్చరల్ అండ్ గేమ్స్ కార్యదర్శులుగా రేఖ, పద్మ, కమిటీ సభ్యులుగా విజయమ్మ, ఎం.ఎ.సలీం, యాదగిరి, దుకాన్‌రాజు రాజేష్, మహబూబ్‌ఖాన్, ఆశ్రముద్దీన్, రాజు, కృష్ణంరాజు నియమితులయ్యారు. ఈ నూతన కమిటీని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గరికే ఉపేందర్‌రావు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నూతన కమిటీని సన్మానించి అభినందించారు. వీరి పదవి కాలం రెండు సంవత్సరాల కాల వ్యవధి ఉంటుందని వారు తెలిపారు. విజయరావు మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.



గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా కమిటీ సభ్యులు

58 డివిజన్‌లుగా..

శివారు విలీన మునిసిపాలిటీలు

హైదరాబాద్‌సిటీ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొత్తగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో నూతన డివిజన్ల విభజన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ డివిజన్ల పునర్విభజన నోటిఫికేషన్‌ను జారీ చేశారు. మొత్తం 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్‌ల పరిధిలో ప్రాంతాలను 58 మునిసిపల్ డివిజన్‌లుగా నిర్ణయిస్తూ నోటిఫికేషన్ జారీచేశారు. ఆయా డివిజన్లకు సరిహద్దులను నిర్ణయించి పునర్విభజన ప్రక్రియను జీహెచ్‌ఎంసీ అధికారులు చేపట్టారు. దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించనున్నారు.

కార్పొరేషన్‌లు ..7	డివిజన్లు.. 19	గతంలో వార్డులు 229
1 బండ్లగూడ జాగీర్	కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగీర్, హైదర్‌షా కోట్	22
2 బడంగ్‌పేట్	నాదర్‌గుల్, బడంగ్‌పేట, బాలాపూర్	46
3 పీర్జాదిగూడ	మేడిపల్లి, పీర్జాదిగూడ	26
4 బోడుప్పల్	బోడుప్పల్, చెంగిచర్ల	28
5 జవహర్‌నగర్	జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ	28
6 నిజాంపేట	ప్రగతినగర్, బండారి లేఅవుట్, బాచుపల్లి, నిజాంపేట	33
7 మీర్‌పేట	మీర్‌పేట, జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్	46
మునిసిపాలిటీలు (20).	మొత్తం డివిజన్లు (39)	
1 జల్‌పల్లి	జల్‌పల్లి, షాహీన్‌నగర్, పహడీషరీఫ్	28
2 శంషాబాద్	శంషాబాద్, కొత్వాల్‌గూడ	25
3 తుక్కుగూడ	తుక్కుగూడ, ఇమామ్‌గూడ	15
4 ఆదిభట్ల	ఆదిభట్ల, కొంగర కలాన్	15
5 తుర్కయాంజాల్	తొర్రూరు, తుర్కయాంజాల్	24
6 పెద్ద అంబర్‌పేట	పెద్ద అంబర్‌పేట, కుంట్లూరు	24
7 దమ్మాయిగూడ	దమ్మాయిగూడ, కీసర	18
8 నాగారం	నాగారం, చక్రిపురం	20
9 తూంకుంట	తూంకుంట	14
10 మేడ్చల్	మేడ్చల్, కిష్టాపూర్	23
11 ఘట్‌కేసర్	ఘట్‌కేసర్, ఏదులాబాద్	18
12 గుండ్లపోచంపల్లి	గుండ్లపోచంపల్లి	15
13 దుండిగల్	దుండిగల్, బౌరంపేట, బహదూర్‌పల్లి	27
14 కొంపల్లి	కొంపల్లి, దూలపల్లి	18
15 అమీన్‌పూర్	అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్	24
16 తెల్లాపూర్	తెల్లాపూర్, ముత్తంగి	09
17 ఐడీఏ బొల్లారం	బొల్లారం	12
18 నార్సింగి	నార్సింగి, కోకాపేట, గండిపేట	18
19 మణికొండ	మణికొండ, నెక్నంపూర్	20
20 పోచారం	పోచారం	18

దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

● డీఎస్‌డీ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

రాంనగర్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి) : దేశం, రాష్ట్రంలో దివ్యాంగులకు గ్రామ వార్డు సభ్యుల నుంచి పార్లమెంట్ స్థాయి చట్టసభల వరకు రిజర్వేషన్ కల్పించాలని డీఎస్‌డీ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కో-కన్వీనర్ కాటమోని వెంకటేష్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సంఘం కార్యాలయంలో వారు మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 300 నుంచి రూ. 3వేల వరకు దివ్యాంగుల పెన్షన్‌ను పెంచాలన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్, వెంకటేష్‌గౌడ్



ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాచిగూడ గౌడసంఘం అధ్యక్షుడు కృష్ణగౌడ్ నాయకులు సత్యనారాయణగౌడ్, అశ్విన్, సతీష్ - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి

పండ్ల పంపిణీ

అంబర్‌పేట, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి) : బీఆర్‌ఎస్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం పేదలకు పండ్లు, ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పేద ప్రజలను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు రామారావుయాదవ్, నజయ్, సురేష్, నరేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, మజ్లిస్ లోపాయికారి ఒప్పందం మేరకే జీహెచ్‌ఎంసీ ముసాయిదా నోటిఫికేషన్

బర్కత్‌పుర, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ మజ్లిస్‌తో లోపాయికారి ఒప్పందం మేరకే జీహెచ్‌ఎంసీ ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు ఆరోపించారు. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గంలో నాలుగు డివిజన్లు అంబర్‌పేట, పటేల్‌నగర్, గోల్నాక, తులసీరామ్‌నగర్లను మజ్లిస్ పార్టీకి కట్టబెట్టేందుకే లోపాయికారి ఒప్పందం చేసుకుందని ధ్వజమెత్తారు. బుధవారం బర్కత్‌పురలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంఘాలు, బస్తీ సంఘాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్ష ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేయడం అన్యాయం అన్నారు. డివిజన్ల పునర్విభజన అస్తవ్యస్తం చేశారని, పక్కపక్క ఉన్న ప్రాంతాలను వేర్వేరు డివిజన్లలో కలిపి తీవ్ర గందరగోళానికి దారితీశారన్నారు. ఏ ప్రాతిపదికన వార్డుల విభజన చేశారో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు.

న్యూనల్లకుంట, పోస్టాఫీస్ వీధిని కొనసాగించాలి

నల్లకుంట : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట నియోజకవర్గంలో ఐదు డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో ప్రస్తుత నల్లకుంట డివిజన్‌లో పలు ప్రాంతాల మా ర్పులు సరైంది కాదని నల్లకుంట డివిజన్ మాజీ కార్పొరేటర్ వనం రమేష్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న నల్లకుంట డివిజన్‌లోని న్యూనల్లకుంట స్ట్రీట్ 5 లోపల నుంచి శ్రీరామవిద్యా సమితి ఉన్నత పాఠశాల, న్యూశ్రీసీతారామాలయం, పోస్టాఫీస్‌వీధి, నరేంద్రపార్కు యథావిధి గా కొనసాగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లకుంట బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని నల్లకుంట, అంబర్‌పేట, బాగ్ అంబర్‌పేట, కాచిగూడ, గోల్నాక ఐదు డివిజన్లలో పూర్తిస్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో నియోజకవర్గంలోని ఐదు డివిజన్లను కాకుండా మరో ఐదు డివిజన్ల ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నల్లకుంట, కాచిగూడ, తులసీరాంనగర్, గోల్నాక, పటేల్‌నగర్, అంబర్‌పేట, డీడీకాలనీ, తిలక్‌నగర్ డివిజన్లపై పూర్తిస్థాయిలో చర్చిస్తే బాగుండేదన్నారు.